ఉద్యమవార్తలు

# కోవిడ్-19 - సామాజిక కార్యక్రమాలు

## కర్నూలు

### యుటిఎఫ్ ఆదోని డివిజన్ శాఖ



యుటిఎఫ్ ఆదోని డివిజన్ ఆధ్వర్యంలో 03/04/2020 వ తేదీన 400 మంది నిరాశ్రయులకు మరియు ప్రభుత్వ హాస్పిటల్ లోని రోగులకు వారి అటెండెంట్ లకు భోజనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. హనుమంతు, జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి మరియు గాదె లింగ, సునీల్ రాజ్ కుమార్, రుద్రముని, రంగన్న పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఎమ్మిగనూర్ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో 04/04/2020వ తేదిన పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం.

కరోనా వ్యాప్తి విస్తరించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించిన లాక్‌డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయిన పేదలకు యుటిఎఫ్ ఎమ్మిగ నూర్ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో పట్టణం లోని 17 నిరుపేద కుటుంబాలకు 4వ తేదిన ఉదయం 7 గంటలకు ఎమ్మిగ నూర్ ప్రాంతీయ కార్యాలయం దగ్గర నిత్యావసర సరుకుల కిట్లు పట్టణ సి.ఐ. శ్రీధర్ గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సి.ఐ. గారు మాట్లాడుతూ ఉపాధి కోల్పోయిన పేదలకు సహాయం చేయాలనే ఆలోచన గొప్పదని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘానికి అభినందనలు తెలియ చేశారు.

కరోనా వైరస్ గురించి ప్రజలు భయపడవలసిన అవసరం లేదన్నారు. ఈ వైరస్ మనిషి నుండి మనిషికి వ్యాప్తి చెందే వైరస్ కనుక సామాజిక దూరాన్ని పాటిస్తూ ఇంట్లోనే ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర సహాధ్య క్షు లు నాగమణి గారు, జిల్లా అధ్య క్షు లు ఎల్లప్ప గారు మాట్లాడుతూ సమాజం విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటున్న ప్రతి సందర్భంలో యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం సామాజిక స్పృహతో ప్రజలకు అండగా నిలబడుతుందని, లాక్ డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయిన ప్రజలకు సహాయం చేయడం యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు కర్తవ్యంగా స్వీకరించి సమాజాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఎస్. దావీదు, రాఘవేంద్ర, ఎం. నాగరాజు, కౌలన్న, దేవపాల్, వేణు గోపాల్, గురుస్వామి, రవి కుమార్, రాజు, రామాంజినేయులు, పెద్దా రెడ్డి, లక్ష్మ న్న, సుధాకర్, ప్రకాష్, నరసింహులు, జయమ్మ, అరవింద, పార్వతి, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### పత్తికొండ



04/04/2020 వ తేదిన పత్తికొండ పంచాయతీ సిబ్బందికి యుటిఎఫ్ పత్తికొండ తాలుకా ఆధ్వర్యంలో అల్పాహార కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం 5 రోజుల పాటు కొనసాగింది. రోజుకు 50 మంది చొప్పున మొత్తం 250 మందికి అందించడం అయినది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యెహెూషువా, నాయకులు నర్సో జి. భాస్కర్, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సంజామల



04/04/2020 వ తేది యుటిఎఫ్ రాష్ట్ర మరియు జిల్లా శాఖల పిలుపు మేరకు యుటిఎఫ్ సంజామల మండల శాఖ ఆధ్వర్యంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ మరియు నబి రసూల్ గార్లు తమ స్వంత ఖర్చులతో ఆళ్ళగడ్డ పట్టణ శివార్లలో గుడిసెల్లో జీవనం సాగిస్తున్న నిరుపేదలకు ఒక్కొక్క కుటుంబానికి 5 కిలో గ్రాముల బియ్యం మరియు కూరగాయలు చొప్పున మొత్తం 20 కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగింది.

### ఆదోని డివిజన్



05/04/2020 వ తేది ఆదోని ప్రభుత్వ హాస్పిటల్ నందు సుమారు 100 మందికి యుటిఎఫ్ ఆదోని డివిజన్ శాఖ ఆధ్వర్యంలో ఆహారాన్ని అందజేయడం జరిగింది.

**ఆళ్లగడ్డ**



05/04/2020 వ తేది యుటిఎఫ్ ఆళ్లగడ్డ తాలుకా ఆధ్వర్యంలో ఆళ్ళగడ్డ,దొర్నిపాడు,రుద్రవరం మండలాల యుటిఎఫ్ కార్యకర్తల ఆర్థిక సహాయంతో ఆళ్ళగడ్డ మునిసిపల్ ఆఫీస్‌లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు దాదాపు 100 మందికి ఆళ్ళగడ్డ ఎం.ఎల్.ఎ. గారు బ్రిజేంద్రా రెడ్డి గారి చేతుల మీదుగా 30,000 రూపాయల విలువ గల నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు,రాష్ట్ర కౌన్సిలర్ ఐజయ్య,రామానంద కిశోర్,శ్రీధర్,రామకృష్ణా రెడ్డి, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

**గూడూరు మరియు బెళగల్ మండల శాఖలు**




యుటిఎఫ్ గూడూరు మరియు బెళగల్ మండల శాఖల ఆధ్వర్యంలో 06/04/2020వ తేది 75 కుటుంబాల నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గూడూరు మునిసిపల్ కమిషనర్ ప్రహ్లాద గారు , సి.ఐ.టి.యు.నాయకులు మోహన్ గారు, యుటిఎఫ్ జిల్లా నాయకులు తిమ్మన్న, హనుమంత, మారెప్ప, కిశోర్, కేశన్న, వెంకట్రాముడు, రాముడు,రాష్ట్ర కౌన్సిలర్ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

**ప్యాపిలి**



కరోనా ప్రభావం వలన ఉపాధి కోల్పోయిన దినసరి కూలీలకు యుటిఎఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో 07/04/2020 వ తేది ప్యాపిలి ఎం.పి.డి.ఓ. కార్యాలయం వద్ద ప్యాపిలి పట్టణ సి.ఐ.రామలింగమయ్య గారు మరియు ఎం.పి.డి.ఓ. రహ్మాన్ గార్ల సమక్షంలో 65 కుటుంబాల నిరు పేదలకు 7 రకాలైన నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.

కార్యక్రమంలో రహ్మాన్ గారు మాట్లాడుతూ సామాజిక స్పృహ తో ఉపాధ్యాయులు తమ ఆర్థిక చేయూత ద్వారా నిరుపేదలను ఆదుకోవడం హర్షణీయమన్నారు.విరాళాలు అందచేసిన ప్రతి ఉపాధ్యాయ మిత్రుడికి అభినందనలు తెలియచేశారు.

రామలింగమయ్య గారు మాట్లాడుతూ సమాజంలో ఒక భాగమైన ఉపాధ్యాయులు విపత్కర పరిస్థితుల్లో దినసరి కూలీలకు సరుకులు పంపిణీ చేయడం సంతోష దాయకం అన్నారు.

కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి లతీఫ్,మండల అధ్య క్షులు లక్ష్మీ దేవి, ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి,సహాధ్య క్షు లు లక్ష్మీ నాయక్,వాసవి,ఆర్థిక కార్యదర్శి మోహన్,హుస్సేన్ బాషా, శ్రీధర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

**డోన్**



లాక్ డౌన్ కారణంగా పనులు లేక ఇబ్బంది పడుతున్న వారిని ఆదుకోవాలని ఉపాధ్యాయుల సహకారంతో ఒక నిధి ఏర్పాటు చేసి డోన్ పట్టణంలో లెప్రసి కాలనీలో ఉంటున్న కాళ్ళు చేతులు లేని వారికి, బ్లైండ్ కాలనీలో ఉన్న కళ్ళు లేని వారికి,హొసన్నా వృద్ధాశ్రమంలో ఉన్న అనాథలకు యుటిఎఫ్ డోన్ మండల శాఖ ఆధ్వర్యంలో 07/04/2020 వ తేదిన దాదాపు 1000 రూపాయలు విలువ గల 13 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని డోన్ తహశీల్దార్ నరేంద్ర నాథ్ గారు, పురపాలక కమీషనర్ కె.ఎల్.ఎన్.రెడ్డి గారు,సి.ఐ. సుబ్రహ్మణ్యం గారు, ఎం.ఇ.ఓ. ప్రభాకర్ గారు జెండా ఊపి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ గౌరవాధ్య క్షులు నరసింహుడు గారు,జిల్లా సీనియర్ నాయకులు మాణిక్యం శెట్టి, జిల్లా కార్యదర్శి సుబ్బా రెడ్డి, మండల అధ్య క్షులు ప్రసాద రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఎన్.ఎస్.బాబు తదితరులు పాల్గొన్నారు.

**సంజామల**



08/04/02020 వ తేది యుటిఎఫ్ సంజామల మండల శాఖ ఆధ్వర్యంలో రెండవ విడతగా అళ్ళగడ్డ పట్టణం లోని శివార్లలో గుడిసెల్లో ఉన్న వారికి, యాచకులకి,సాధువులకి 200 భోజనం ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాబా ఫకృద్దీన్, నబి రసూల్,వాలంటీర్లు పాల్గొన్నారు.

09/04/2020 వ తేది యుటిఎఫ్ డోన్ శాఖ నందు సీనియర్ నాయకులుగా ఉన్న జయప్రకాష్ రెడ్డి తన స్వంత ఖర్చులతో డోన్ మునిసిపాలిటి నందు పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు మరియు పోలీసు సిబ్బందికి దాదాపు 150 మందికి ఉదయం అల్పాహారం పంపిణీ చేయడం జరిగింది.



ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుబ్బా రెడ్డి,కేశవ రెడ్డి, డా.ముస్కిన్ వలి,సూపరింటెండెంట్ మల్లి కార్జున, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుబ్బా రాయుడు,సూపర్‌వైజర్ లక్ష్మీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బనగాన పల్లె మండల శాఖ:**



09/04/2020 వ తేది బనగానపల్లి లోని నిరాశ్రయులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సత్య ప్రకాశం, ప్రతాప్, శంకర రెడ్డి, నరసింహులు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

**నందికొట్కూర్**



యుటిఎఫ్ నందికొట్కూర్ డివిజన్ ఆధ్వర్యంలో 100 కుటుంబా లకు నిత్యావసర సరుకులు మరియు 5 రకాల కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది.పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో కూడా నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముర్తుజా వలి, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**వెల్దుర్తి,ఓర్వకల్,కృష్ణగిరి,కర్నూల్-రూరల్,మిద్దూరు మండల శాఖల ఆర్థిక సహకారంతో**



12/04/2020 వ తేది కర్నూల్ జిల్లా కేంద్రంలో యుటిఎఫ్ కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 400 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 500 రూపాయలు విలువ చేసే నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎం.సాయిరాం గారు హాజరయ్యి జిల్లా వ్యాప్తంగా యుటిఎఫ్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ కుమార్,ప్రధాన కార్యదర్శి సుధాకర్,సహాధ్య క్షు లు జయరాజు,శాంతి ప్రియ, గౌరవాధ్య క్షులు రఫీక్,ఆర్థిక కార్యదర్శి హేమంత్,రవి కుమార్,మారెప్ప,నవీన్ పాటి,వీరా రెడ్డి,మద్ది లేటి తదితరలు పాల్గొన్నారు.




13/04/2020 వ తేది యుటిఎఫ్ జిల్లా శాఖ వారు ఓల్డ్ టౌన్ ఏరియాలో నిరుపేదలకు,దినసరి కూలీలకు,వలస కూలీలకు సుమారు 200 మందికి 500 రూపాయలు విలువ చేసే నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సుధాకర్,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

**వెలుగోడు మండల శాఖ;**



13/04/2020వ తేది వెలుగోడు మండల విద్యాశాఖాధికారి సమక్షంలో మండలంలోని ఉపాధ్యాయుల సహకారంతో యుటిఎఫ్ వెలుగోడు మండల శాఖ ఆధ్వర్యంలో 50 మంది పారిశుధ్ధ్య కార్మిక కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగ స్వామి నాయక్,మహమ్మద్ రఫి తదితరులు పాల్గొన్నారు.

**ఆదోని**




లాక్ డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయిన కార్మికులకు యుటిఎఫ్ ఆదోని డివిజన్ శాఖ ఆధ్వర్యంలో 14/04/2020వ తేది 180 కుటుంబాలకు 10 రకాల నిత్యావసర సరుకులు పంపణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణ సి.ఐ. మరియు కౌతాళం మండల విద్యాశాఖాధికారి సునంద గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యి యుటిఎఫ్ సామాజిక స్పృహతో చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమంతు,జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి,పాపయ్య,సునీల్ రాజ్ కుమార్,గాది లింగప్ప, సలీం, రంగన్న, రుద్రముని, రంగప్ప, సలాఉద్దీన్, జగదీశ్వరయ్య, గిరిబాబు, ఫాయాజ్, నాగేష్ తదితరులు పాల్గన్నారు.

**ప్యాపిలి**



ప్యాపిలి పట్టణంలో పని చేస్తున్న 24 మంది పారిశుధ్ధ్య కార్మిక కుటుంబాలకు యుటిఎఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో రెండవ విడత కార్యక్రమంలో భాగంగా ప్యాపిలి ఎం.పి.డి.ఓ.కార్యాలయం వద్ద 14/04/2020 వ తేది 7 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మికుల సేవలు గుర్తిస్తూ ప్రతి కార్మికుడిని మండల శాఖ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించడం జరిగింది.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం.పి.డి.ఓ.,ఎం.ఆర్.ఓ., తదితరులు హాజరయ్యి యుటిఎఫ్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లతీఫ్,ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి, జిల్లా కౌన్సిలర్లు రఘు నాయక్, చంద్రమోహన్ ఆర్థిక కార్యదర్శి మోహన్, నాగమణి, మహేశ్వరమ్మ, శ్రీధర్ రాజు, నాయక్, అయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

**ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో గూర్ఖాకు సహాయం**



ప్యాపిలి పట్టణంలో గత 40 సంవత్సరాలుగా గూర్ఖాగా సేవలందిస్తున్న బహదూర్ ఇటీవల తన భార్య యొక్క రెండు కిడ్నీలు పాడై పోయి అనారోగ్యానికి గురైందని, తనకు హాస్పిటల్‌లో చూపించడానికి చాలా ఇబ్బందిగా ఉన్నందున ఎవరైనా దాతలు తనను ఆదుకోవాలని ప్యాపిలి పట్టణ పోలీసు స్టేషన్‌కు రావడం జరిగింది. యుటిఎఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో గూర్ఖాకి 25 కిలోగ్రాముల బియ్యం,రెండు కిలో గ్రాముల కంది పప్పు,5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అదే విధంగా ప్యాపిలి పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో 6000 రూపాయలు ఆర్థిక చేయూత అందించారు. వీరు కూడా యుటిఎఫ్ కార్యకర్తలు కావడం విశేషం.

**ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో కోవిడ్ 19 పైన అవగాహన**



యుటిఎఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో ప్యాపిలి పట్టణ ప్రజలకు కరోనా వైరస్ పైన అవగాహన కల్పించడం జరిగింది. పట్టణంలోని మెయిన్ బజార్,కింది గేరి,బస్టాండు తదితర ప్రధాన కూడళ్ళ లోనూ మరియు చిన్న చిన్న వీధుల్లోనూ కరోనా వైరస్ పాత్రధారి హుసేన్ బాషా (ఎస్.జి.ఉపాధ్యాయులు, నేరేడుచెర్ల-ప్యాపిలి మండలం) కరోనా మహమ్మారి ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తన హావ భావాల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లతీఫ్,మండల అధ్య క్షులు లక్ష్మి దేవి, ప్రధానకార్యదర్శి నరసింహా రెడ్డి,సహా ధ్య క్షులు వాసవి, లక్ష్మి నాయక్, మండల సీనియర్ నాయకులు శ్రీధర్ రాజు, ఆర్థిక కార్యదర్శి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

**సంజామల**



యుటిఎఫ్ సంజామల మండల శాఖ ఆధ్వర్యంలో ఆళ్ళగడ్డ పట్టణంలోని నిరాశ్రయుల వసతి గృహం నందు నిరాశ్రయులకు పాలు, పండ్లు, మాస్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాబా ఫకృద్దీన్,నబిరసూల్,వాలంటీర్లు పాల్గొన్నారు.

**ఆత్మకూర్**



యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపునందుకుని ఆత్మకూరు పట్టణంలో పని చేస్తున్న 80 మంది పారిశుద్ధ్య కార్మికులకు యుటిఎఫ్ ఆత్మకూర్ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో 14/04/2020వ తేది నిత్యావసర సరుకులు మరియు కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునిసిపల్ కమిషనర్ హాజరై యుటిఎఫ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు నాగస్వామి నాయక్,అమీర్ అహమ్మద్,బాలాజీ రావు,జకీర్ హుసేన్,లోకేంద్ర నాథ్,సోమ శేఖర్ పాల్గొన్నారు.

**సంజామల**



15/04/2020 వ తేది ఉదయం యుటిఎఫ్ సంజామల మండల శాఖ ఆధ్వర్యంలో ఆళ్ళగడ్డ మునిసిపాలిటి నందు పని చేస్తున్న 100 మంది పారిశుద్ధ్య కార్మికులకు అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మునిసిపల్ కమీషనర్ రమేష్ బాబు గారు మరియు పట్టణ రమణ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాబా ఫకృద్దీన్,మండల అధ్య క్షులు నబి రసూల్ మునిసిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**ఎమ్మిగనూర్**

యుటిఎఫ్ ఎమ్మిగనూర్ డివిజన్ శాఖ మరియు రైతు సంఘం ఆధ్వర్యంలో రెండవ విడత పంపిణీ కార్యక్రమంలో భాగంగా 16.04.2020వ తేది స్థానిక ఉన్నత పాఠశాల యందు 160 పేద కుటుంబాలకు 4 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.



ఈ కార్యక్రమానికి మునిసిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై యుటిఎఫ్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు హర్షించదగినవని పేర్కొన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు నాగమణి,జిల్లా అధ్యక్షులు ఎల్లప్ప, నాయకులు దావీదు, నాగరాజు, రాఘవేంద్ర, కౌలన్న, సుధాకర్, రైతు సంఘం నాయకులు హనుమంతు,నరసయ్య,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**బనగానపల్లి**



యుటిఎఫ్ బనగాన పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో 16/04/2020వ తేది పట్టణంలోని బస్టాండులో ఉన్న యాచకులకు, ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న రోగులకు,నేల మట్టం నందు ఉన్న సాధువులకు మధ్యాహ్న సమయంలో భోజన ప్యాకెట్లు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సత్య ప్రకాశం, ప్రతాప్, విజయ్ కుమార్ తదితరులు పాల్గన్నారు.

**ఆలూరు**



17/04/2020 వ తేదిన యుటిఎఫ్ ఆలూరు మండల శాఖ ఆధ్వర్యంలో 55 పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు మరియు కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాశీం, మండల అధ్యక్షులు బసవరాజు,అబ్దుల్ సలాం, మురళి, సురేష్, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

**ఆదోని**

కరోనా విపత్కర పరిస్థితులలో కూడా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి నిరంతరం శ్రమిస్తున్న 300 మంది పారిశుధ్య కార్మికులకు యుటిఎఫ్ ఆదోని పట్టణ శాఖ ఆధ్వర్యంలో 15000

రూపాయలు విలువ చేసే హ్యాండు గ్లౌజులు మరియు మాస్కులు 23/04/2020వ తేది పంపిణీ చేయడం జరిగింది.



కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమంత,జిల్లా కార్యదర్శి కృష్ణ మూర్తి, పట్టణ అధ్యక్షులు సునీల్ రాజ్ కుమార్,ప్రధాన కార్యదర్శి గిరి బాబు, విరూపా, రెహ్మాన్, నగేష్, నరసయ్య, గాది లింగ తదితరులు హాజరయ్యారు.

**పత్తికొండ**




కరోనా ప్రభావం వలన పత్తికొండ పట్టణంలో ఉపాధి కోల్పోయిన 90 నిరుపేద కుటుంబాలకు యుటిఎఫ్ పత్తికొండ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో పత్తికొండ ఆది ఆంధ్ర పాఠశాల వద్ద 25/04/2020 వ తేది ఉదయం 8 గంటలకు ఒక్కొక్క కుటుంబానికి 500 రూపాయలు విలువ చేసే 8 రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేయుడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యెహోషువా, ప్రసాద్, నర్సోజి, వెంకటేశ్వర రెడ్డి, భాస్కర్, ఎం.జి.నాగరాజు, నాగరాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**ప్యాపిలి**




కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్క చేయక అహర్నిశలు కృషి చేస్తూ కష్టపడుతున్న ప్యాపిలి పట్టణ పారిశుధ్య కార్మికులకు, పట్టణ పోలీసు సిబ్బందికి, వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి 01/05/2020 వ తేది ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని యుటిఎఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్యర్యంలో ప్యాపిలి గ్రామ సచివాలయం దగ్గర 130 మందికి అల్పాహారం అందచేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లతీఫ్, మండల ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి,మండల సీనియర్ నాయకులు శ్రీధర్ రాజు, ఆర్థిక కార్యదర్శి మోహన్,జిల్లా కౌన్సిలర్ రఘు నాయక్,మండల కార్యవర్గ సభ్యులు హుసేన్ బాషా, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అయ్యస్వామి పాల్గొన్నారు.

# ఎ.వి.ఎస్.స్ఫూర్తితో సామాజిక కార్యక్రమాలు

ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అమరజీవి అప్పారి వెంకటస్వామి గారి వర్ధంతి సందర్భంగా మార్చి 21వ తేదిన జిల్లాలో పలు కేంద్రాలలో అమరజీవికి నివాళులు అర్పించడంతో పాటు జిల్లా మరియు రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు సామాజిక స్పృహ తో కూడిన పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.యుటిఎఫ్ డోన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కరోనాపై రాష్ట్ర కమిటీచే తయారు చేయబడిన కరపత్రాన్ని డోన్ పట్టణం లోని ప్రధాన కూడళ్ళ వద్ద అనగా పాత బస్టాండ్, మహాత్మా గాంధీ సర్కిల్ వద్ద మరియు జనాలు గుమిగూడి ఉన్న ప్రాంతాలలో, వివిధ రకాల షాప్ల వద్ద యుటిఎఫ్ కార్యకర్తలు మాస్క్లు ధరించి తగిన జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు కరోనా వైరస్ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.



యుటిఎఫ్ ఆత్మకూరు డివిజన్ ఆధ్వర్యంలో అప్పారి వర్ధంతి పురస్కరించుకొని రాష్ట్ర కమిటీ రూపొందించిన కరోనా వైరస్ జాగ్రత్తల కర పత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అమీర్ అహమ్మద్, సోమ శేఖర్, బాలాజీ రావు తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ కోవెలకుంట్ల తాలుకా ఆధ్వర్యంలో అప్పారి వర్ధంతి పురస్కరించుకొని రాష్ట్ర కమిటీ రూపొందించిన కరోనా వైరస్ జాగ్రత్తల కర పత్రాలను కోవెలకుంట్ల బస్టాండ్ నందు ప్రయాణికు లకు, ప్రజలకు అంద చేసి తగిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్,నబి రసూల్, నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.



# యుటిఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అమరజీవి అప్పారి గారి వర్ధంతి కార్యక్రమాలు



డోన్



కలెక్టరేట్ - కర్నూల్



ఎమ్మిగనూర్



ఆళ్ళగడ్డ




నందికొట్కూర్




ఆదోని



వెలుగోడు



బనగానపల్లి




సంజామల



ఆలూరు



ఆత్మకూర్



ప్యాపిలి

# భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి జయంతి కార్యక్రమాలు



కూర్నూలు




ఎమ్మిగనూర్



ఆళ్ళగడ్డ



ప్యాపిలి



సంజామల



ఆదోని



డోన్



మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ప్యాపిలి

## ప్రపంచ కార్మిక దినోత్సవం (మే డే దినోత్సవం)



కర్నూలు



ఎమ్మిగనూర్



డోన్



ఆత్మకూర్


ఆదోని


వెలుగోడు


బనగానపల్లి


పత్తికొండ


ప్యాపిలి


సంజామల



కోవెలకుంట్ల తాలూకా ఆఫీస్


కోవెలకుంట్ల శాఖ

## యుటిఎఫ్ నిర్మాత,ఎస్.టి.ఎఫ్.ఐ. వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అమరజీవి దాచూరి రామిరెడ్డి గారి వర్ధంతి కార్యక్రమాలు


కర్నూలు


ఎమ్మిగనూర్



ప్యాపిలి


డోన్



బనగానపల్లె




వెలుగోడు



ఆళ్లగడ్డ




ఆత్మకూర్




సంజామల




ఆదోని

## ప్రపంచ కార్మిక దినోత్సవం



కడప



రాజంపేట

## కడపలో కోవిడ్ సేవా కార్యక్రమాల దృశ్యాలు







